ఎస్‌ఆర్ రంగనాథన్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు : జాతీయ గ్రంథాలయ దినోత్సవం, ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బత్తుల దేవానంద్, అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ఎస్ దీక్షితులు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి(ఎఫ్ఏసీ) కె.ఝాన్సీ లక్ష్మీ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఎం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ జి.ఎన్.నాగిరెడ్డి, బి.శకుంతల, వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, టి.విజయ్ కుమార్, వెంకట్రావు, సుబ్బారావు, కళ్యాణి, కోటేశ్వరి, ఉపాధ్యాయులు జి.సురేష్ పాల్గొన్నారు.

పెదనందిపాడులో: గ్రంథాలయాల అభివృద్ధికి ఎస్ఆర్ రంగనాథన్ చేసిన నూతన సంస్కరణల వలన భారతదేశ గ్రంథాలయ వ్యవస్థ ప్రపంచ గ్రంథాలయ శాస్త్రంలో నూతన అధ్యాయాన్ని లిఖించిం దని, గ్రంథాలయాల అభివృద్ధికి వారు చేసిన సేవలు, ఆవిష్కరణలను గుర్తించి, భారత ప్రభుత్వం భారతదేశ గ్రంథాలయ పితామహుడుగా రంగనాథన్‌ను గుర్తించిందని ఎస్టీయూ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా శనివారం పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని పి.సుభాషిని, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్, గుగ్గిలం సాయిబాబు, నూకా బత్తిన వంశీ, గేరా మంజుల పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడి మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి: పట్టణ పరిధిలోని క్రిస్టియన్పేటలో నివాసముండే ఓ యువకుడు మద్యం మత్తులో రైల్వేట్రాక్ మీదకు వచ్చి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గుంటూరుకు చెందిన గాబేలు (లేటు), మరియమ్మ (లేటు)ల కుమారుడైన పెద్దపూడి రాకేష్(24) తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోవడంతో క్రిస్టియన్ పేటలో మేనత్త అయిన ఏసమ్మ ఇంట్లో నివాసముంటున్నాడు. ఫుల్గా మద్యం తాగిన రాకేష్ నేను చనిపోతానని చెప్పి ఇంట్లో నుండి బయటకు వచ్చి తాడేపల్లి కృష్ణాకెనాల్ జంక్షన్ పరిధిలోని బకింగ్హామ్ కెనాల్ వద్ద ఎదురుగా వస్తున్న పాసింజర్ రైలుకు ఎదురుగా నిలబడ్డాడు. చుట్టుపక్కల వారు కేకలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైలు వచ్చి గుద్దడంతో ఎగిరి ట్రాక్ పక్కన పడి మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. జరిగిన ఈ సంఘటనపై తెనాలి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువగళం బస ప్రాంగణ ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంలో ఈనెల 15వ తేది మధ్యాహ్నం మంగళగిరి నియోజకవర్గంలోకి అడుగుపెట్టనున్నారు. మంగళగిరి మండలం నిడమర్రు నుండి మంగళగిరి పట్టణం మీదుగా యర్రబాలెం డాన్ బోస్కో స్కూల్ ప్రక్కనే రాత్రికి బస చేయనున్నారు. 16వ తేది హలో లోకేష్ కార్యక్రమం నిర్వహించనున్నారు. శనివారం బస ప్రాంగణ ఏర్పాట్లను నియోజకవర్గ ఇన్ చార్జ్ నందం అబద్దయ్య, పార్టీ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ లు పరిశీలించారు. బస ప్రాంగణ పర్యవేక్షకులు ఆకుల ఉమామహేశ్వరరావు, జవ్వాది కిరణ్ చంద్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటశాల ప్రాంగణంను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు దామర్ల రాజు, వంగర పెద్దలక్ష్మయ్య, కారంపూడి అంకమ్మరావు, గుత్తికొండ ధనుంజయరావు, గోవాడ దుర్గారావు, గడదాసు రంగారావు, పడవల మహేష్, రాయపూడి కిరణ్, తదితరులు పాల్గోన్నారు.

యువగళానికి చురుగ్గా ఏర్పాట్లు

విశాలాంధ్ర-తాడికొండ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఆదివారం తాడికొండ మండలంలోకి ప్రవేశించనుంది. ఈ మేరకు రావెల గ్రామంలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామ సమీపంలో వేదికను ఏర్పాట్లు చేస్తున్నారు. మేడికొండూరు మండలం సిరిపురం నుంచి ఉదయం 10 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుంది. సరిపూడి మీదగా మధ్యాహ్నం ఒంటి గంటకు రావెల గ్రామం చేరుకుంటుంది. మధ్యాహ్నం రెండు గంటలకు భోజన విరామం అనంతరం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు రాజధాని రైతులతో ముఖాముఖి మాట్లాడతారు. రాత్రికి రావెల గ్రామంలో బస చేస్తారు. సోమవారం ఉదయం 10 గంటలకు రావెల నుంచి పాదయాత్ర కొనసాగుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పొన్నెకల్లు చేరుతుంది. రెండు గంటలకు తాడికొండ శివారులో భోజన విరామం ఉంటుంది. అనంతరం నాలుగు గంటలకు పాదయాత్ర తాడికొండ చేరుతుంది. సాయంత్రం 6 గంటలకు కంతేరు వెళతారు. అనంతరం రాత్రికి మంగళగిరి మండలం నిడమర్రు చేరుకుంటారు.

నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-పొన్నూరు: ఓ బాలుడిపై లైంగిక దాడి అఘాయిత్యానికి పాల్పడబోయిన నిందితుని పొన్నూరు అర్బన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. తెనాలి డిఎస్పి జనార్ధన రావు పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన సమాచారం ప్రకారం ఈనెల 10వ తేదీన నిడుబ్రోలు లోని సాయి నగర్‌లో తన నాయనమ్మ పెదకర్మకై పెద్దకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో నివాసం ఉంటున్న తమ్మిశెట్టి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. భోజనాలు పూర్తయిన తర్వాత తమ్మినేని దుర్గాప్రసాద్ కుమారుడు కార్తీక్ సాయి మోక్షిత్(6) ఇంటి ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఆడుకుంటుండగా పెద్దకర్మ కార్యక్రమానికి తన స్నేహితుడు మొవ్వ భాను ప్రకాష్‌తో భోజనానికి వచ్చిన ముద్దాయి క్రాంతి ట్రాన్స్పోర్ట్‌లో ముఠాకూలీగా పనిచేస్తున్న పొన్నూరు తెలగపాలెంకు చెందిన నాగిశెట్టి పవన్ సంజయ్(21) ఆ బాలుడి పై దాడి అఘాయిత్యానికి పాల్పడబోగా ఆ బాలుడు పెట్టిన కేకలకు బంధువులు అక్కడికి రాగా అది చూసి ముద్దాయి నాగిశెట్టి పవన్ సంజయ్ పారిపోయాడని డిఎస్పి జనార్దన్ రావు తెలిపారు. నిందితుని మీడియా ముందు హాజరు పరిచారు. రిమాండ్‌కు పంపించారన్నారు.

NOTICE

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE: TENALI

H.M.O.P. NO. 213 OF 2022

Between:-

Kusam Siva Suresh Reddy ...Petitioner

And

Kusam Lakshmi Pragna @ Pragna W/o.Siva Suresh Reddy, C/o. Dharamarao Madiga, Kolakaluru(V) Tenali JCJC. ....Respondent

Take notice that the above Petition filed by the petitioner seeking divorce against you and the said case posted to **17-08-2023** for your appearance and you are hereby directed to appear before the court on **17-08-2023** at **10-30a.m.** either personally or thorough an advocate and file your objections if any, failing which the matter will be determained in your absence.

Hearing Date:17-08-2023.

B.M.S.DURGA PRASAD, Advocate,
Sub-Collector Office Road Kothapet,
TENALI-522201 Cell: 9440229459

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు : పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గుంటూరు నగరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జాన్సన్ బాబు టీజేపీఎస్ కళాశాల ఎదుట వందల మంది విద్యార్థుల మధ్య ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పిడికిలి బిగించి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్రం మా జన్మ హక్కు అని నినదించి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12వ తేదీన ఏఐఎస్ఎఫ్ సంఘం ఆవిర్భవించిందని తెలిపారు. 87 సంవత్సరాలుగా అనేక విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం వల్ల అనేక మంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. కేవలం మోదీ మెప్పు కోసం రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి అనేక పాఠశాలలు మూతపడేలా చేశారని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 53 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తక్షణమే వాటిని భర్తీ చేయకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. పేద మెరిట్ మెడికల్ విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్యను దూరం చేసే జీఓ నెంబర్ 107, 108లను రద్దు చేయాలని అన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ముఖ్యమంత్రి మాత్రం విద్యా వ్యవస్థకే లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప విద్యార్థులకు మాత్రం మెస్, కాస్మోటిక్ చార్జీలు ఎందుకు పెంచలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా, మధ్యాహ్న భోజనం తప్పకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించకుంటే ఛలో సెక్రటేరియట్‌కి పిలుపునిస్తామని హెచ్చరించారు. హిందూ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించిన ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ఏఐఎస్ఎఫ్ ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇంతవరకు పాఠ్య పుస్తకాలు అందలేదని, తక్షణమే ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఏసీ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర మహిళా కన్వీనర్, ప్రస్తుత ఐఏఎల్ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కుమారి నంద జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కష్టాల్లో, ఇబ్బందుల్లో ఉన్న ప్రతి విద్యార్థి పక్షాన నిలబడి ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, నగర అధ్యక్ష, కార్యదర్శులు జ్ఞానదీప్, యశ్వంత్, డేవిడ్, గౌతమ్, నితిన్, కిరణ్, బన్నీ, విజయ్, సాయి, వంశీ, ప్రతాప్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నాయకులు నాసరయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో అనిల్ కుమార్ టెంటు అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ ప్రమోషన్స్ కొలాబరేషన్స్ అండ్ ఫ్యాకల్టీ అఫైర్స్, విజ్ఞాన్ టీబీఐ, ఈసెల్, హెడ్‌స్టార్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'భారత్ పిచథాన్ 2.0' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ఎంపవరింగ్ ఎమర్జింగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ : నావిగేటింగ్ స్టార్టప్ ఫండింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ప్యానెల్ డిస్కషన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ కుమార్ టెంటు మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే విద్యార్థులకు కావలసిన ఆర్థిక తోడ్పాటును కూడా అందిస్తామన్నారు. విద్యార్థుల్లో ఎవరికైనా కొత్త ఐడియాలు ఉన్నట్లయితే వాటిని వెంటనే అభివృద్ధి చేసి మార్కెట్‌లోకి విడుదల చేయాలన్నారు. హెడ్‌స్టార్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ గౌతమ్ శివరామక్రిష్ణన్ మాట్లాడుతూ విద్యార్థులు దేశంలో వివిధ రకాల ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను స్థాపిస్తేనే దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నికల్ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరన్నారు. హెడ్‌స్టార్ట్ ఫౌండేషన్ ఏపీ లీడ్, అవసర్లాల కోఫౌండర్ అశ్వతి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సత్తా బయటికి తీయాలన్నారు. చిన్న చిన్న ఆలోచనలకు టెక్నాలజీను జోడించడం ద్వారా పెద్ద బిజినెస్‌గా మార్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏంజెల్ ఇన్వెస్టర్ నారాయణ స్వరూప్, హైదరాబాద్ ఏంజెల్స్ సీఈవో, ఇన్వెస్ట్‌మెంట్ డైరెక్టర్ రత్నాకర్ సామవేదం, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పాల్గొన్నారు.

ఓట్లు నమోదు కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి గుడి వద్ద 38వ డివిజన్ అధ్యక్షులు మానం శ్రీను, కార్పొరేటర్ మానం పద్మశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ లిస్ట్‌లో ఓట్లు పరిశీలన, కొత్త ఓట్లు నమోదు కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు, అలానే ఓటు హక్కు లేని వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటు హక్కుతోనే మన భవిష్యత్తుని నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, కసుకుర్తి హనుమంతరావు, ఆలపాటి మురళీకృష్ణ, తదితరాలు పాల్గొన్నారు.

ఘనంగా నామట్టి నాదేశం కార్యక్రమం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భారత ప్రభుత్వం క్రీడా, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు సహకారంతో స్థానిక సిమ్స్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ కాలేజిలో శనివారం ఈ నెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరుగుతున్న నా మట్టి నా దేశం, మట్టికి ప్రమాణాలు, వీరులకు వందనాలు, మన అమర వీరుల సంస్క రణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వీరులకు వందనం, జాతీయ జండా ఆవిష్కరణ, మేరీ మాటి-మేరా దేశ్ ప్రతిజ్ఞ, అమరవీరులకు ఘన నివాళులు వారి గుర్తుగా మొక్కలు నాటడం కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సమీపిస్తున్న సమయంలో ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో భాగస్వాములు ఉండడం గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కాలేజి ప్రిన్సిపాల్ డా. క్రిస్టీ కిరణ్ గొట్రు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్ డా బి సత్య హవీలా విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మహక్కని భారతజాతి ఎలుగెత్తినినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, రానున్న రోజుల్లో విద్యార్థి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్‌గా రాష్ట్రవ్యాప్త ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు చెరుకుపల్లి సింగారావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన ఏఐఎస్ఎఫ్ నిలిచిందన్నారు. నాటి నుంచి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుందన్నారు. మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులతో కలిసి ఏఐఎస్ఎఫ్ పథకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ కన్వీనర్ మద్దినేని కిరణ్ బాబు, తెనాలి పట్టణ కృష్ణ బలిజ సంఘం అధ్యక్షుడు కావేటి వేణుగోపాల్, తెనాలి పట్టణ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు సాయి, శివ, నాయకులు కోలా శేఖర్, వివేక్, పవన్, ఏశ్వంత, క్రిష్ణ బలిజ సంఘం నాయకులు కవేటి గోపి, చెన్నంసెట్టి ప్రదీప్, కొరివి సతీష్, ఏఐవైఎఫ్ నాయకులు పల్నాటి నాగరాజు, బిల్లా రాజేష్, కుంభ రవితేజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయోధ్యరామిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రాజ్యసభ సభ్యులు, సీనియర్ వైకాపా నేత ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి 62వ జన్మదిన వేడుకలు ఫిరంగిపురంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి షేక్ షహెలా నర్గీస్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి కేక్ కట్ చేశారు. అయోధ్య రామిరెడ్డి పార్టీ అభ్యున్నతికి రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో షేక్. సలీమ్, మండల జెసియస్ కన్వీనర్ పెరికల మరియబాబు, మాజీ యార్డు చైర్మన్ చిట్టా బాపూజీరెడ్డి, కె.అప్పిరెడ్డి, ఎంపిటిసిలు సాలె నాగరాజు, లక్ష్మయ్య, ఐలా సీతారామిరెడ్డి, ఖాశీం షాహీద్, అనురాధ, సర్పంచ్ గొట్టం చైదయ్య, సాలె రాయప్ప, బ్రహ్మారెడ్డి, రామారావు, సాలె శౌరీరాయలు, కృష్ణారెడ్డి, శివకుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఇశ్రాయేలు, సుభానీ, వాసు తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

అమరవీరులకు టీడీపీ ఘననివాళి

విశాలాంధ్ర, తెనాలి : క్విట్‌ఇండియా ఉద్యమం సందర్భంగా రణరంగ చౌక్‌లో ఏర్పాటు చేసిన మృతి చెందిన అమర వీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం భారీగా ర్యాలీతో వెళ్ళి అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వం వారికి క్విట్‌ఇండియా ఉద్యమంలో 12వ తేదీన ఎదురు నిలిచి ప్రాణాలర్పించిన త్యాగధనులు తెనాలి ప్రాంతం వారు కావడం చరిత్రలో తెనాలికి ప్రత్యేకస్థానం ఏర్పడిందన్నారు. ఆ స్ఫూర్తితో నేటి యువతరం భారతదేశం కోసం, మంచి పరిపాలన కొనసాగించడం కోసం, భవిష్యత్తులో నిరంతర కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఆ సందర్భంగా తెనాలిలో అన్నాక్యాంటిన్లు నిర్వహించి సంవత్సర కాలం అయిన సందర్భంగా ప్రత్యేక సభ నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం పాలనలోకి వచ్చాక చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా పేదల కడుపు నింపడం లక్ష్యంగా పెట్టిన అన్నా క్యాంటిన్‌లను మూసివేసి పేదల కడుపు కొట్టారని అన్నారు. ఇది సహించరాని విషయం అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు విశేషంగా పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరపాలక సంస్థ పరిధిలోని సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారనికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో నగరపాలక సంస్థ పరిధిలోని సఫాయి కార్మికుల సమస్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడే సఫాయి కార్మికుల సమస్యల పట్ల అధికారులు వేగంగా స్పందించాలన్నారు. ఇటీవల సఫాయి కార్మికులకు నేషనల్ సఫాయి కర్మచారీస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీపై నాలా క్లీనింగ్ యంత్రాలు, స్వీపింగ్ యంత్రాలు అందించడం జరిగిందన్నారు. సదరు కార్మికులకు సేఫ్టీ కిట్స్ కూడా సకాలంలో అందించాలని, క్షేత్ర స్థాయిలో కార్మికులు తమ సమస్యలపై అందించే అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారానికి ప్రజారోగ్య విభాగంలో ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని ఎంహెచ్ఓ ని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంధ్ర, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వీరుల బలిదానం చరిత్రలో నిలిచిపోతుంది: అంబటి

విశాలాంధ్ర-తెనాలి : బ్రిటీష్ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు గాంధీ నేతృత్వంలో సుదీర్ఘకాలం జరిగిన స్వాతంత్ర ఉద్యమం చిరస్మణీయమని, అందులో క్విట్ ఇండియా పోరాటం ప్రధాన ఘట్టమని, క్విట్‌ఇండియా ఉద్యమంలో తెనాలి వీరుల బలిదానం చరిత్రలో మరచిపోలేని రోజని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. శనివారం తెనాలి రణరంగ చౌక్ వద్ద పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో క్విట్‌ఇండియా ఉద్యమంలో అమరులైన స్వాతంత్ర సమర యోధుల సంస్మరణ దినోత్సవంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీం, మున్సిపల్ కమీషనర్ ఎం.జశ్వంతరావు పాల్గొన్నారు. తొలుత అమర వీరుల స్థూపాల వద్ద పుష్పగుచ్ఛాలను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సైనికులు, ఎన్‌సీసీ క్యాడేట్లు, స్కూల్, కళాశాల విద్యార్థులు, పాత గవర్నమెంట్ ఆసుపత్రి నుండి రణరంగ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. నిర్మలా రమేష్ బృందం, వెంకట లక్ష్మి శిష్య బృందం, మున్సిపల్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బహిరంగ సభకు శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షత వహించారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా తెనాలిలో చేపట్టిన కార్యక్రమంలో పోలీసుల కాల్పులలో 7గురు చనిపోవడం చరిత్ర మరిచిపోలేని రోజన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తెనాలి ప్రాంతం కళలకు కాణాచి అని, చైతన్యవంతమైన ప్రాంతమని, నీరు ప్రవహిస్తూ ఉండే చోట వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉంటాయని, చైతన్యం వెల్లువిరుస్తుందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ పోరాటంలో పోలీసుల కాల్పులలో 7గురు బలిదానం కావడం భారతదేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చరిత్రకు సంబంధించి అతి తక్కువ పేజీలున్న జిల్లా చరిత్రలో తెనాలి ఘనత వుందన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ముగింపు సందర్భంగా భారత ప్రభుత్వం నాదేశం- నా మట్టి పిలుపునిచ్చి గ్రామ గ్రామాన అమలు అయ్యేలా సంస్కరిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఉద్యమ పోరాటంలో ఎంతో మహనీయులు ప్రాణాలు కోల్పోయారని వారికి జోహార్లర్పించారు. శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ సాతంత్రోద్యమంతో సహా అనేక రంగాల్లో తెనాలి ఖ్యాతి గాంచినట్లు గుర్తుచేశారు. అందులో క్విట్ ఇండియా ఉద్యమంలో చూపిన తెగువ మరింత గొప్పదన్నారు. క్విట్‌ఇండియా ఉద్యమం సందర్భంగా మరణించిన మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేఛ్ఛా జీవనం అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఖాలేదా నసీం మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమం నేప థ్యాన్ని వివరించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రముఖులను సత్కరించి మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో తెనాలి డీఎస్పీ బి.జనార్ధనరావు, తహశీల్దార్ కె.రవిబాబు, ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ కుమార్, ఉమా శంకర్, మనోజ్ కుమార్, దేవేంద్ర సింగ్, మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, వార్డు కౌన్సిలర్లు సంజీవరెడ్డి, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

కరెంట్ వైర్లు పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లిలో ఇళ్ల మధ్యలో నుంచి వెళుతున్న 11 కేవీ కరెంట్ వైర్లను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే శనివారం పరిశీలించారు. అయ్యప్ప స్వామి గుడి వద్ద నుంచి గుంటూరు కెనాల్ వద్ద వరకు సుమారు 2.5 కిలోమీటర్ల పొడవుతో 11 కేవీ విద్యుత్ లైన్ వెళ్తుందని ఈ విద్యుత్తు లైన్లను తమ ఇళ్ళ మీదగా వెళ్లడం వలన ఇల్లు కట్టుకోవడానికి నివాసం ఉండటానికి ఇబ్బందిగా ఉందని స్థానికులు అర్జీ రూపంలో తెలియజేశారు. ఎమ్మెల్యే ఆర్కే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి 11 కేవీ విద్యుత్ లైన్లను పరిశీలించారు. ఈ విద్యుత్తు లైన్లు మార్చడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచనలు చేశారు. ఈ నెల 20వ తేదీ నాటికి విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల(సీఎండీ)తో మాట్లాడుకుని విద్యుత్ లైన్లు మార్చడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆర్కేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లకు గురు పురస్కార్ అవార్డ్స్

విశాలాంధ్ర-గుంటూరు : 1998 సంవత్సరంలో విద్యారంగంలో మార్పులు కోసం అదేవిధంగా ప్రైవేట్ స్కూల్ కాలేజీ టీచర్ల, లెక్చరర్ల హక్కులు వారి సంక్షేమం సౌకర్యాలు సాధన కోసం స్థాపించబడ్డ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురు పురస్కారాలు అందజేస్తారని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామనాథం అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు గురు పురస్కారాల కోసం ఇప్పటికే 1200 మంది ఉపాధ్యాయ, అధ్యాపకులు వాట్సాప్‌ల ద్వారా తమ అభ్యర్థన దరఖాస్తులు పంపించగా వారి నుంచి 280 మందిని ఎంపిక చేసామని, గుంటూరు నగరం నుంచి గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘాలైన అపుస్మ, అప్స, ఇండియన్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఐఎస్ఎంఏ) సంస్థల నుంచి 120 మంది అధ్యాపక, ఉపాధ్యాయులను ఎంపిక చేస్తామని తెలియజేశారు. ఈ నెల 25వ తేదీ లోపు ఆయా పాఠశాలల విద్యాసంస్థల యాజమాన్యాల ద్వారా ఉత్తమ గురువులు 8341323345 నెంబర్‌కు దరఖాస్తులు పంపించాలన్నారు. సెప్టెంబర్ 3న 400 మందికి 'గురు పురస్కారాల అవార్డులను' స్థానిక అమరావతి రోడ్డు కెనడి నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ తదితర ప్రముఖులతో అందిస్తారన్నారు.

జాతీయ పతాకం నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నగరం ముఖద్వారం వద్ద నేషనల్ హైవే వెంబడే 100 అడుగుల ఎత్తు కలిగిన జాతీయ పతాకం రేపరెపలాడనుంది. ఇప్పటికే చేనేతకు ప్రసిద్ధి చెందిన మంగళగిరి ప్రాంతంలో చేనేత వృత్తిపై ఆధారపడుతున్న వారికి అండగా నిలిచేందుకు చేనేత కాంప్లెక్స్, మగ్గం షెడ్లు నిర్మించారు. నేతన్నల కీర్తిప్రతిష్టలు ప్రతిబింబించేలా బైపాస్ రోడ్డు వద్ద నేతన్న సర్కిల్ రూపుదిద్దుకోబోతుంది. జాతీయ రహదారి వెంబడే నేతన్న విగ్రహంతో పాటు 100 అడుగుల ఎత్తులో భారీ జాతీయ పతాకం, రెపరెపలాడబోతుంది. దీనిలో భాగంగా నేతన్న సర్కిల్ వద్ద జాతీయ జెండా నిర్మాణం పనులను, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతన్న సర్కిల్ వద్ద భారీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే ఆర్కే తెలిపారు.

పవన్‌ను విమర్శించే స్థాయి జడ్పీటీసీకి లేదు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి జడ్పిటిసికి లేదని జనసేనా మండల ఉపాధ్యక్షుడు గోసాల విజయ్ కుమార్ దుయ్యబట్టారు. శనివారం మాట్లాడుతూ జడ్పిటిసి కత్తిరేణమ్మ పార్టీ అధినేతపై ఆరోపణలు చేసేముందు ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని కోరుతున్నామన్నారు. ఆధారాలు లేని మా నాయకుడిపై ప్యాకేజీ స్టార్ అనేముందు మీరు ఎన్నికల్లో జడ్పిటిసిగా గెలవడానికి ఎవరికి ఎంత ప్యాకేజీలు అందించారో ఎవరి వద్ద ఎంత ప్యాకేజీ తీసుకున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని విజయ్ ప్రశ్నించారు. మండలంలో తాగు నీరు సమస్య, అక్రమ క్వారీ తవ్వకాలపై చర్యలు తీసుకున్నావారే లేరన్నారు. మా నాయకుడిని ఉండవల్లి శ్రీదేవితో పోల్చి అర్థంలేని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన వైసీపీని ఓడిస్తుందన్నారు.

యువగళంలో అమరావతి గళం వినిపిద్దాం...

విశాలాంధ్ర-తుళ్లూరు: యువగళంలో అమరావతి గళం వినిపిద్దాం.. చంద్రబాబుతోనే రాజధాని అమరావతికి పూర్వ వైభవం వస్తుందని టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం తుళ్లూరు గ్రామం లోని దీక్ష శిబిరంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ లోకేష్ యువగళంలో అమరావతి గళంను వినిపించాలని రైతులు, మహిళలనుద్దేశించి అన్నారు .ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు రావెలలో లోకేష్ అమరావతి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, అందుకు సంసిద్ధులు కావాలని కోరారు. రైతులు ఆకు పచ్చ కండువాలతో రావాలని సూచించారు.

यूनियन बैंक యూనియన్ బ్యాంక్

కొత్తపేట గుంటూరు బ్రాంచి
పాత క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు.
e-mail : unin0564087@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అప్లిగెంట్ (లు) : 1) శ్రీ మాతంగి రత్నారావు, ఫ్లాట్ నెం. 406, రంభా అపార్ట్‌మెంట్, 7/2, చంద్రమౌళినగర్, గుంటూరు - 522007. 2) శ్రీమతి మాతంగి రత్నప్రభ, భర్త : శ్రీ మాతంగి రత్నారావు, ఫ్లాట్ నెం. 406, రంభా అపార్ట్‌మెంట్, 7/2, చంద్రమౌళినగర్, గుంటూరు - 522007.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట గుంటూరు బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 03-04-2023 ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 14-07-2023న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట, గుంటూరు బ్రాంచి కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. **రిజర్వు ధర రూ. 20,64,000/- (అక్షరాలా ఇరవై లక్షల అరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే)** గా నిర్ధారించబడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 03-04-2023 నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ/శ్రీమతి మాతంగి రత్నారావు గారిపేరిట (సేల్ డీడ్ నెం. 2995/2017) గుంటూరు, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌కి చెందిన డి.నెం. 238/బి1, 239/ఎ1, 239/బి, 242/ఎ, ఎ1, 242/బి, దగ్గరి డోర్ నెం. 2-159 వద్ద ఎకరా 4.00 సెంట్ల విస్తీర్ణం అందలి 247 చ॥గ॥లు లేదా 206.51 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 14, 15. **హద్దులు : తూర్పు** : 40 అ॥ రోడ్డు, **దక్షిణం** : ఒంటెద్దు కోటిరెడ్డి, **పడమర** : జమ్ముల వెంకటరావు - ఫ్లాట్ నెం. 16, **ఉత్తరం** : కలుగూరి శ్రీనివాసరావు - ఫ్లాట్ నెం. 14. పైసరిహద్దుల మధ్య గుంటూరు, పుచ్చలపల్లి సుందరయ్య నగర్, కొత్త ఆర్‌టిఓ ఆఫీస్ దగ్గర, ఎస్.ఆర్.ఐ. రెసిడెన్సీ నందు 3వ అంతస్తులో ప్లింత్ ఏరియా 715 చ॥అ॥, కార్ పార్కింగ్ 63 చ॥అ॥ విస్తీర్ణంతో ఫ్లాట్ నెం. 301కి చెందిన 2 బెడ్ రూమ్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు** : శూన్యాకాశము, **ఉత్తరం** : శూన్యాకాశము, **పడమర** : కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్. **దక్షిణం** : శూన్యాకాశము, పై సరిహద్దుల మధ్య అవిభక్త వాటా స్థలము 30.875 చ॥గ॥లు లేదా 25.81 చ॥మీ॥లు

తేది : 08-08-2023
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అరుణాచల యాత్రకు ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-వెల్దుర్తి : అరుణాచలం వెళ్లే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక సదుపాయాలు కలుగచేస్తుందని మాచర్ల డిపో మేనేజర్ ఎస్.పిచ్చయ్య శనివారం తెలిపారు. ప్రతి పౌర్ణమి నాడు మాచర్ల ఆర్టీసీ బస్టాండ్ నుంచి మూడు రోజుల పాటు శ్రీకాళహస్తి, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనాలు చేయించుకుని అరుణాచలం గిరి ప్రదక్షిణ పూర్తి అయిన తరువాత మాచర్లకు తిరుగు ప్రయాణం ఉంటుందన్నారు. ఈ నెల 29వ తేది నుంచి 31వ తేదీ వరకు ఈ యాత్ర ఉంటుందని, ఈ యాత్రకు 29వ తేది రాత్రి 7 గంటలకు బస్సు బయలుదేరుతుందని అన్నారు. ఒక్కొక్క భక్తుడికి రూ.2750లు రానుపోను టిక్కెట్‌గా నిర్ణయించారన్నారు. వివరాలకు 7382801048, 7382895100, 9959225432 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని వెల్దుర్తి మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ యాత్ర కోసం సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ అభివృద్ధి సేవా సంఘం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన పున నిర్మాణానికి పట్టణ ప్రముఖ దాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెగంఢ్ల. అనంతరామ కోటేశ్వరరావు, ఐదులక్షల 211 రూపాయలు వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం కార్య నిర్వాహ కమిటీ వారికి అందజేశారు. కమిటీ వారు ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి మహత్కరమైన కార్యక్రమమునకు మీకు భగవంతుడు అవకాశం ఇచ్చినందుకు కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెంద్యాల. వెంకట పుల్లారావు, ప్రెసిడెంట్ పులిపాటి. రామారావు ,సెక్రటరీ జాజుల.మాల్యాద్రి, వైస్ చైర్మన్ గంధం. బాలిరెడ్డి ,జాగర్లమూడి. సుబ్బారావు, గజవల్లి. నాగ పవన్ ,మొలక. రామ తులసి రెడ్డి ,దండు. చెన్నయ్య, గోవింద నాయక్, ఓట్ల సుబ్బారావు, రెడ్డి. నగేష్ బాబు, తదితర సేవా సభ్యులు పాల్గొన్నారు.

మేకల సంపత్ పోరాటాలు మరువలేనివి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఏఐఎస్ఎఫ్ నరసరావుపేట పట్టణ కార్యదర్శి మేకల సంపత్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాలు మరువలేనివని ఏఐఎస్ఎఫ్ నాయకులు మీరజ్ కుమార్ అన్నారు. సంపత్ కుమార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ కార్యాలయంలో శనివారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఘనంగా నిర్మించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసా రాంబాబు, ఉప్పలపాటి రంగయ్య, ఎస్.కె చిన్న జాను సైదా, భరత్, కోటేశ్వరరావు, మధు, కే రాంబాబు పాల్గొన్నారు.

సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరు

విశాలాంధ్ర-నరసరావుపేట: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గత 88 సంవత్సరాలుగా ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కాసా రాంబాబు అన్నారు. నరసరావుపేట పటంలోని సిపిఐ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ 85వ ఆర్భవ దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకలు రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు మేరా జ్యోత్ వాగ్య నాయక్, పిడుగురాళ్ల ప్రెసిడెంట్ మధు, సాయి, ఉమర్ రాజా పలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ ఫెడరేషన్ కౌన్సిల్ మెంబర్‌గా కిషోర్

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ప్రకాశం జిల్లా డీపీఓ జీవీ నారాయణరెడ్డి వ్యవహరించారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యవర్గంలో డాక్టర్ బీఆర్ఆర్ కిషోర్‌ని కౌన్సిల్ మెంబెర్‌గా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అనంతరం పలువురు ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు కిషోర్‌కి అభినందనలు తెలిపారు. చైర్మన్ కాకర్ల వెంకట్రామి రెడ్డి తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఉద్యోగుల సంక్షేమం, ఏపీజీఈఎఫ్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని కిషోర్ తెలిపారు.

నారా లోకేష్‌ను కలిసిన చిల్లపల్లి సత్యం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో జరిగిన యువగళం పాద యాత్రలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పెదకూర పాడు నియోజకవర్గం అధ్యక్షులు చిల్లపల్లి సత్యం కలిసి టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న నేతన్న నేస్తం రాష్ట్రంలోని చేనేత కార్మికులు 3 లక్షల మంది, చేనేత ఉపవృత్తులవారు 2 లక్షల మంది, ఉంటే కేవలం 80686 మందికే ఇస్తున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన తరువాత అందరికి నేతన్న నేస్తం పథకం అమలు చేయాలని ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో ఇప్పుడు ఇస్తున్న పథకాలు అమలు చేస్తూ యింకా మెరుగైన పథకాలు అమలు చేయాలని చేనేత నాయకులతో కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని లోకేష్ బాబుకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామని చేనేత సంఘం నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వెంకట్రావు, మల్లేశ్వరరావు, ఈశ్వరరావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

భాష్యం బ్లూమ్స్‌లో 'పేరెంట్స్ ఫెట్'

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు ఫేరెంట్ ఫెట్ పేరిట ఆత్మీయ సమ్మేళనము శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోర్క్ అండ్ మ్యాచ్‌స్టిక్స్, టీ కప్స్ అండ్ కాయిన్స్, సేఫ్టీ పిన్స్ అండ్ రబ్బర్ బ్యాండ్స్ తదితర వినోదా క్రీడా పోటీలను నిర్వహించారు. తల్లిదండ్రులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా పోటీలో పాల్గొని తమ చిన్ననాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాష్యం బ్లూమ్స్ జెడ్ఈవో వరలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యాసంస్థలకు మధ్య మంచి సహృద్భావ వాతావరణం ఏర్పడుతుందన్నారు. పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓపీఎస్ అమలు చేయాల్సిందే : ఫ్యాప్టో

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్రంలో జిపిఎస్ అమలును ఒప్పుకునే ప్రసక్తే లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఓపీఎస్ అమలు చేయాలని ఫ్యాప్టో పల్నాడు జిల్లా చైర్మన్ బి.సంపత్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట ఆర్డీఓ కార్యాలయం సెంటర్లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు శనివారం 12 గంటల పాటు సామూహిక నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫ్యాప్టో పల్నాడు జిల్లా సెక్రటరీ జనరల్ వంగూరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి, ఓ పి ఎస్ అమలు చేయాలని, 117 జీవో రద్దు చేయాలని, ప్రమోషన్, ట్రాన్స్ఫర్ ఆయన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అధికార, ప్రతిపక్షంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. ఫ్యాప్టో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ 117 జీవో రద్దు చేయాలని, ప్రాథమిక విద్యా వ్యవస్థను కాపాడాలని అన్నారు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను, డీఏను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ 257 పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు, ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎం సుభాని, హెచ్ఎంఏ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: ఏఐఎస్ఎఫ్ 88వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఏఐఎస్ఎఫ్ వినుకొండ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పి.అర్జున్, పులిపాటి శశి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. సమసమాజ స్థాపన కోసం త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అన్నారు. ఏఐఎస్ఎఫ్ స్వతంత్రం మా జన్మ హక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పోత్తిల్లలో నే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12 న ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బనారస్ విశ్వ విద్యాలయం లో ఆవిర్భావి%శీ%చి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది నాటి నుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడ నికి పోరాటాల మార్గాన్ని ఎంచుకు%శీ%ది మార్క్సిజం, లెనినిజం తన ఊపిరిగా శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా,సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కోవడం తన కర్తవ్యం అని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణం లో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి సమాఖ్య 87 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థి నాయకులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా విద్య మా ప్రాథమిక హక్కు ప్రభుత్వం వేసే బిక్ష కాదు అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మరియా బాబు, దయాకర్, వంశీ,జైపాల్,విజయరాజు,సల్మాన్, నికషం,ప్రసంగి, శ్యామ్, మహేష్, మని ,పవన్ కల్యాణ్, బాజీ,అఖిల్,అరవింద్, వేణు, నారాయణ, నరసింహ, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జోష్ నింపిన యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర-పెదకూరపాడు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మండల పరిధిలోని గారపాడు శనివారం జనసంద్రాన్ని తలపించింది. క్యాంపు కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్ర లగడపాడు, పెదకూరపాడు, లింగంగుంట్ల, పోడపాడు గ్రామాలలో కొనసాగింది. యువనేత లోకేష్ బాబుకు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సారధ్యంలో గ్రామాలలో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, సానుభూతి పరులు గజమాలతో స్వాగతం పలుకగా నారా లోకేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేను శాండ్ శంకర్‌గా అభివర్ణిస్తూ చేసిన విమర్శలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. టీడీపీ హయాంలో మంజూరైన పథకాలను అభివృద్ధి నిధులను తనవిగా చెప్పుకుంటూ నాలుగేళ్లగా ఎమ్మెల్యే శంకరరావు కాలక్షేపం చేశారంటూ విమర్శించారు. పెదకూరపాడులో కొమ్మాలపాటికి అండగా ఉండి టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొమ్మాలపాటి శ్రీధర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి ఎలా జరిగిందో ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి ఆలోచించండని అన్నారు. శాండ్ శంకరరావు ఇసుక దందాపై ఎన్టీటీలో కొమ్మాలపాటి పోరాడేరన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో అధికారం ఉన్నా లేకపోయినా కొవిడ్ పేషంట్లకు సహాయ సహకారాలు అందించారన్నారు. వైసీపీ ప్రభుత్వం కొవిడ్ పేషెంట్లను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని జోస్యం చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని అని చెప్పిన పెద్దమనిషి మాట తప్పి మడమ తిప్పారన్నారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధి అంటూ జరిగిందంటే తెలుగుదేశం పార్టీ తప్ప మరొక పార్టీ అభివృద్ధి చేయలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అభినందన ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఎండీ కొమ్మాలపాటి సాయి సుధాకర్, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీ నారాయణ, నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్ర సాద్, టీడీపీ జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే శ్రావణ కుమార్, ప్రముఖ న్యాయవాది సరిపుడి నాగేశ్వరరావు, నాయకులు అత్తిమల్ల రమేష్, బెల్లంకొండ రాంగోపాల రావు, భాష్యం ఆంజనేయులు, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మేదస్సు పెంచుటకు గణిత విజ్ఞానం మేళ దోహదం

విశాలాంధ్ర-అమరావతి: గ్రామంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం వారు నిర్వహించిన గణిత విజ్ఞానం మేళ సంస్కృతి మహోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాల్గొని విద్యార్థుల గురించి ప్రసంగించారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అభివృద్ధి కలిగించుటకు, మేదస్సు పెంచుటకు సామాజిక స్పృహ పరిసరాల పట్ల అవగాహన కలిగించుటకు ఈ గణిత విజ్ఞానం మేళ విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యాక్రమంలో విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణ, గుంటూరు, నెల్లూరు జిల్లాల సరస్వతి విద్యాలయాల నుండి హాజరైన విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. దేశంలో 31 వేల స్కూల్‌లు 21 లక్షల మంది విద్యార్థుల కలిగిన సరస్వతి విద్యాలయాలు విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి: యువత మేలుకొని పర్యావరణాన్ని పరి రక్షించుకొని ఆరోగ్య వంతమైన జీవితాన్ని అల వర్చుకోవాలని హెచ్. ఓ.సి సంస్థ ప్రతినిధి కోట యోహాను యువతకు పిలుపు నిచ్చారు. శనివారం హెచ్.ఓ.సి/టెరిడస్ హెూమ్స్ డైరెక్టర్ టి.ఆనంద బెంజమిన్ సారథ్యంలో నడపబడుతున్న లోకల్ టు గ్లోబల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గోడె ప్రసాద్ ఆదేశాలు మేరకు జరిగిన ఇంటర్నేషనల్ యూత్ డే (అంతర్జాతీయ యువజనదినోత్సవం)ను దుర్గి,రాజానగర్, నిదానంపాడు గ్రామాల్లో యూత్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోహాను మాట్లాడుతూ సుస్థిరమైన ప్రపంచం కోసం యువతకు హరిత నై పుణ్యత పట్ల అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు ఎస్.శైలజ, వి.సుజాత. వి.వి.నాగ లక్ష్మి లోకల్ టు గ్లోబల్ యూత్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాదయాత్ర ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-తాడేపల్లి: ఈనెల 15వ తేదీన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మంగళగిరి నియోజకవర్గం నిడమర్రుకు చేరుకోనుంది. శనివారం టిడిపి సీనియర్ నాయకులు మాజీ తాడేపల్లి మండల అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో కటౌట్లు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. కొమ్మా రెడ్డి కిరణ్ ఏర్పాట్లను దగ్గరుండి కటౌట్ల పనులను పర్యవేక్షించారు. గుంటూరు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, కళ్ళం చేతన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్, సజ్జల, పెద్దిరెడ్డిపై లోకేష్ విమర్శలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : యువగళం పాదయాత్రలో భాగంగా పెదకూరపాడులో రోడ్ షోలో జరిగిన శనివారం టీడీపీ యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. చంద్రబాబుపై దాడికి కుట్ర తాడేపల్లి ప్యాలెస్‌లోనే జరిగింది. తాడేపల్లి ప్యాలెస్‌లో సజ్జల, పెద్దిరెడ్డి కలిసి కుట్ర చేశారు. వైసీపీ నేతలే రాళ్ల దాడి చేసి టీడీపీ నేతలపై కేసులు పెట్టారు. చంద్రబాబుపైనే అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని.. ఎస్పీ, డీఐజీ అమలుచేస్తున్నారు. పోలీసులకు దమ్ముంటే వివేకాను చంపినవారిని జైల్లో వేయండి అని లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు. మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు, గుంటూరు దేశం పార్టీ నాయకులు నాని, నాయకులు అత్తిమల్ల రమేష్, బెల్లం గోపాలరావు, భాష్యం ఆంజనేయులు, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, పెనుమంచు రామారావు, మక్కిన సాగరు, నెల్లూరు మల్లికార్జునరావు, లలిత బాబు, గంగ గంగినేని, చిన్న, నందిగామ ఆశీర్వాదం, మల్లాది విష్ణు, వేగుంట రాణి, నూర్జహాన్, గంగిరే లీలావతి, ముంతాజ్, సరిపుడి కుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు లోకేష్‌కు ఎమ్మెల్యే సవాల్

విశాలాంధ్ర-గుంటూరు : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత పెదకూరపాడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ నేతలు రావాలంటే పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సవాల్ విసిరారు. పెదకూరపాడు నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే శంకరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలవని నారా లోకేష్... రానున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ వస్తుందో రాదో తెలియని కొమ్మాలపాటి శ్రీధర్ నోటికి వచ్చినట్టు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో అభివృద్ధిపై విడుదల చేసిన సెల్ఫీ వీడియోలకు సమాధానం ఇచ్చే ధైర్యం కూడా వారికి లేదన్నారు. నేను చేసిన పనులను చూసి శభాష్ శంకరరావు అని టీడీపీ నేతలు అంటుంటే... ఆ మాటలు విన్న లోకేష్ మాత్రం ఓర్చుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి పనులు మొదలుపెడితే.. లోకేష్ మాత్రం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిడ్జి నిర్మిస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. తనకు 400 ఎకరాల భూమి ఉందని ఆరోపిస్తున్న టీడీపీ నేతలు.. ఆ భూమి ఎక్కడ ఉందో చూపిస్తే.. పేదలకు పంచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. జగన్న పాలనలో పేదలకు మంచి జరుగుతుందంటే ఓర్వలేక.. చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ విధ్వంసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రశాంతంగా ప్రగతి వైపు దృష్టి సారిస్తూ ముందడుగు వేస్తున్న పెదకూరపాడులో నీచ రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు.

అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్

విశాలాంధ్ర-వినుకొండ: అధికారుల అంతర్గత పోరుతో ఆర్టీసీ బస్టాండ్ గాలికి వదిలేసినట్లు కనిపిస్తుంది. బస్టాండ్ ఆవరణ కడు దుర్భరంగా తయారై బస్టాండ్ లోకి వచ్చి వెళ్లే ప్రయాణికులు చీదరించుకుంటున్నారు. బస్టాండు ప్రధాన ద్వారం వద్ద పెద్ద గోతులు పడి వర్షం కురిసినప్పుడు నీరు నిలిచిపోయి బురదలా మారి ప్రయాణికులు బస్టాండ్ లోకి రావాలంటే పలు ఇబ్బందులు పడుతున్నారు అలాగే బస్సులు వచ్చే క్రమంలో బురద నీరు ప్రయాణికుల మీద చిందిపడి వారు బట్టలు మార్చుకునేందుకు మరల ఇంటికి వెళ్లి రావాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి గత కొన్ని మాసాలుగా గోతులు ఇలాగే ఉన్నప్పటికీ అధికారులు ఒక్క తట్ట మట్టి పోయించిన పాపాన పోలేదు. బస్టాండ్ రెండవ గేటు ప్రధాన మార్గం వద్ద పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది అక్కడ ఉన్న కొబ్బరి బొండాల దుకాణదారులు వ్యర్థాలన్నీ అక్కడే వేయడంతో కడు దుర్భ రంగా మారింది ఇక బస్టాండ్ ఆవరణలో కూడా స్వీపర్లు సక్రమంగా ఉడవటం లేదు దీంతో ప్రయాణికులు బస్టాండ్ ఆవరణలో నుంచోవలంటే కూడా చీదర పుట్టిస్తుంది. ఇక అధికారుల అంతర్గత పోరు. సమన్వయం లేని కారణంగా హయ్యర్ బస్సులు సిబ్బంది తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారు వేళలు పాటించరు. బస్సులు లోపల శుభ్రత ఉండదు. సీట్లు సైడ్ విండోస్. ఎప్పుడో గుర్తుకు వచ్చినప్పుడు వాషింగ్ చేస్తుంటారు. ఈ హయ్యర్ బస్సులపై కూడా అధికారులు పర్యవేక్షణ లోపించినట్లు స్పష్టంగా కనబడుతుంది. ఇతర డిపోల బస్సు సిబ్బంది వినుకొండ బస్సులో ప్రయాణికులను పిలిచి మరి ఎక్కించుకు వెళుతున్నప్పటికీ స్థానిక అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆర్టీసీ కార్మికులు చెప్పకనే చెప్తున్నారు. ఇక ఆర్టీసీ అధికారులు ఏ దాతలను. అడిగిన తక్షణం బస్టాండ్ ముందు గోతులు పూడ్చే సహాయ కార్యక్రమాలు చేపడతారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

దళిత మంత్రికి కుర్చీ కూడా ఇవ్వని సీఎం

విశాలాంధ్ర-రొంపిచర్ల : దళిత మంత్రి పినిపే విశ్వరూప్‌ను తన ప్రక్కన కూర్చోవడానికి అనుమతివ్వకపోవడం దళితుల పట్ల ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వివక్ష చూపడమేనని దళితబహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన డీబీహెచ్‌పీఎస్ నాయకుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం ముఖ్యమంత్రి జగన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో సున్నా వడ్డీ రాయితీ నిధుల విడుదల సందర్భంగా నిర్వహించిన సభా సమావేశంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలన కార్యక్రమంలో సీఎం జగన్ డ్వాక్రా మహిళా సంఘాలతో ఫోటో దిగే కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్‌కు కనీసం కూర్చోవడానికి కుర్చీ ఏర్పాటు చేయించకుండా సీఎం తన ప్రక్కన కూర్చోవాలని పిలవడం ఎంత వరకు సబబు అని ముఖ్యమంత్రి జగన్‌ని సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రే స్వయంగా ఓ దళిత మంత్రి పట్ల ఇలా అంటరానితనం పాటిస్తుంటే దళితులంటే సమాజం ఇంకా చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత దళితులకు సంబంధించిన 27 రకాల పథకాలను రద్దు చేయడమే కాకుండా రాష్ట్రంలో ప్రతి నెల చివరి వారంలో అధికారులు నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం రద్దు చేయించడం దళితులను కించపరచడం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నీ దళితులు గమనిస్తున్నారనే విషయం ముఖ్యమంత్రి జగన్ మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీబీహెచ్‌పీఎస్ నాయకులు శ్రీనివాస్, రాజేంద్ర, మహేష్, జక్రయ్య, దావీదు, ప్రకాష్, నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-నరసరావుపేట: అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శనివారం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. రొంపిచర్ల మండలంలోని రామిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన కేతే సూర్య ఆదిత్య రెడ్డి ఇటీవల వెంకటాయపాలెం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రిని బాలుడి తండ్రి నాగేశ్వర రెడ్డి తన బాలుడితో కలిసి బ్లడ్ క్యాన్సర్‌తో బాధ పడుతున్న కేతే సూర్య ఆదిత్య రెడ్డికి వైద్య కోసం, రొంపిచర్ల గ్రామంలో అరవపల్లి ఉమామహేశ్వర రావు వీరి ఇరువురికి మొత్తం రూ.4.50లక్షల చెక్కులు గోపిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఓటర్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: స్పెషల్ సమరీ రివిజన్ 2024లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల ఇంటింటి సర్వేని బీఎల్వోలు వేగవంతం చేసి ఈనెల 21వతేదీ నాటికి పూర్తి చేయాలని తహసీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. మండలంలోని కనమర్లపూడి, కొత్తలూరు, గంటవారిపాలెం గ్రామాలలో జరుగుతున్న ఓటర్ల సర్వేని ఆయన శనివారం పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో మొత్తం 11053 ఇళ్ళు ఉండగా ప్రస్తుతం 6,372 ఇళ్లలో ఓటర్ల సర్వే పూర్తయిందని, ప్రభుత్వం నిర్దేశించిన గడువు తక్కువగా ఉన్నందున బీఎల్వోలు ఆదివారం కూడా సర్వేని కొనసాగించి నూరుశాతం పూర్తి చేయాలన్నారు. ఓటర్ల సర్వేలో బీఎల్వోలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు భాగస్వామ్యులు కావాలని కోరారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన వారు, కొత్తగా ఓటుహక్కును పొందాల్సినవారు, స్థానికంగా నివాసం ఉండనివారు, ఎన్నారైలు, ఓటుకార్డులో సవరణలను గుర్తించి వారిచే దరకాస్తులు చేయించాలన్నారు. ఓటుకు ఆధార్ అనుసంధానంపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి నూరుశాతం పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. ఇన్చార్జి ఆర్ఎస్ఐ చంద్రబాబు, వీఆర్వోలు మంగయ్య, రాంబాబు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట: జన విజ్ఞాన వేదిక చిలకలూరి పేట డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చెరుకూరి సృజన, కల్లి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. శనివారం పట్టణంలోని సిద్దయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన జేవీవీ డివిజన్ మహాసభలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. గతంలో యడ్లపాడు మండల కన్వీనర్ గా ఉన్న సృజన ప్రస్తుతం డివిజన్ అధ్యక్షులయ్యారు. గతంలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రీనివాసరెడ్డి అదే పదవిలో కొనసాగితున్నారు. అలాగే ట్రెజరర్ గా షేక్ రహీం నియమితులయ్యారు. వీరి నియామకం పట్ల పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, జిల్లా ట్రెజరర్ ఏ.వి. శివయ్య, సీనియర్ కార్యకర్తలు బెల్లంకొండ వీరాంజనేయులు, డా.కొల్లా అమర్, దివి రామబ్రహ్మము, డా.పివి సుబ్బారావు, చుక్కా విన్సెంట్ పాల్, దారా కొండయ్య, ఏ.గురులింగం అభినందనలు తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ ఏసోబు బాధ్యతలు

విశాలాంధ్ర-మాచర్ల: మున్సిపల్ చైర్మన్‌గా మాచర్ల ఏసోబు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు చైర్మన్‌గా ఉన్న తురకా కిషోర్ సెలవు పెట్టడంతో వైస్ చైర్మన్ కొనసాగుతున్న ఏసోబు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పురపాలక శాఖా మాత్యులు ఆదిమూలపు సురేష్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ఎస్సీలకు పెద్దపీట వేశారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కేటాయించని విధంగా ఎస్సీలకు పదవులు కేటాయించి వారి రాజకీయ అభివృద్ధికి పాటుపడిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. అనంతరం మాచర్ల మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మాచర్ల ఏసోబు మాట్లాడుతూ ఎస్సీలను అభిమానిస్తూ తనపై నమ్మకంతో తన పదవికి కృషి చేసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకటరామిరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. పట్టణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ రమణ బాబు ఏసోబును మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్‌లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, ఆ పార్టీ సీనియర్ నాయకులు సాయి మార్కొండారెడ్డి, ఎరబోతుల శ్రీనివాసరావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏఐఎస్ఎఫ్ 88వ వ్యవస్థాపక దినోత్సవం మంగళగిరి నగరంలోని సీపీఐ కార్యాలయం(వేములపల్లి శ్రీ కృష్ణ భవన్) ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ విభాగం ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు చిన్ని సత్యన్నారాయణ ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా మాజీ నాయకులు, జర్నలిస్ట్ షేక్ సుభాని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చిన్ని సత్యనారాయణ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావం నాటి నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కూడా బలమైన పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ముందుందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలోనూ ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. షేక్ సుభాని మాట్లాడుతూ సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఈ తరం విద్యార్థి నాయకులు రాజీ లేని పోరాటం నిర్వహించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ యార్లగడ్డ శివ గోపి మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేటు విద్యాలయాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.

సుబాని, సత్యనారాయణలకు ఘన సత్కారం:

ఏఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మాజీ నాయకులు చిన్ని సత్యనారాయణ, షేక్ సుభానిలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఏఐఎస్ఎఫ్ అభివృద్ధికి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషిని ఏఐఎస్ఎఫ్ నాయకులు కొనియాడారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానం ఎదుట అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ యార్లగడ్డ శివ గోపి, కో కన్వీనర్ మత్తే అభిషేక్, పట్టణ అధ్యక్షుడు ఆళ్ళమూడి హానోక్ బాబు, గర్ల్స్ కన్వీనర్ లింగిశెట్టి బాలనవ్యశ్రీ, మనీ, సుధీర్, ఉదయ భాస్కర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, జలాది జాన్ బాబు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, దారా గురునాథం, గౌహార జానీ, కుక్కమళ్ళ నాగేశ్వరరావు, గుర్రంకొండ సత్యానందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

విశాలాంధ్ర-అద్దంకి; పట్టణంలో నిరుపేదలు నివాసం ఉంటున్న పలు కాలనీలకు రోడ్లు, డ్రైనేజి, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య తెలిపారు. పట్టణంలోని 19వ వార్డు పెరిక పాలెం సమీపంలో వీరరాఘవస్వామి మాన్యం భూములలో నివాసం ఉంటున్న నిరుపేదల కాలనీకి నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్‌ను శనివారం కృష్ణచైతన్య ప్రారంభించారు. త్వరలో కాలనీలో మున్సిపల్ నిధులతో రోడ్లు,డ్రైనేజీ సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఇఇ మస్తాన్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, వార్డు కౌన్సిలర్ యేజెండ్ల నాగరాజు, పట్టణ వైసీపీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, వైసీపీ నాయకులు సందిరెడ్డి రమేష్ తదతరులు పాల్గొన్నారు.

తుర్లపాటి కుటుంబానికి రోటరీ చేయూత

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని నాగుల పాలెంకు చెందిన తుర్లపాటి రామ్మూర్తి ప్రైవేటు పాఠశా లలో తెలుగు ఉపాధ్యాయు డుగా పనిచేస్తూ... అనారో గ్యంతో ఇటీవల మృతిచెం దారు. రోటరీ కమ్యూనిటీ ట్రస్ట్, పూర్వ విద్యార్థులు రూ.1.25 లక్షలు కుటుంబాకిని రోటరీ ద్వారా అందించారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, సదానందరెడ్డి, ప్రతినిధులు వెంకన్న, రమేష్‌చంద్ర, ఆంజ నేయులు, వెంకటసుబ్బయ్య, కొండలరాయుడు, రాఘవయ్య ఉన్నారు.

పశుగ్రాస విత్తనాలతో గర్భధారణ శక్తి

విశాలాంధ్ర-పర్చూరు: పశుగ్రాస విత్తనాలతో గర్భధారణ శక్తి పెరుగుతుందని పశువైద్యులు డాక్టర్ డి.భాగ్యరాజు పశుపోషకులకు తెలిపారు. ఆదిపూడి ఆర్బీకే వద్ద శనివారం పశు సంవర్ధక శాఖ, రిలయన్స్ పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం జరిగింది. ఆయన మాట్లాడుతూ పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో సాధారణ చికిత్స 12 పశువులకు, గర్భకోశ వ్యాధుల చికిత్స 31 పశువులకు, నట్టల నివారణ 67 పశువులకు చేయటమైనదని తెలిపారు. రిలయన్స్ పౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ పి.రత్నకుమార్ మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబరు 18004198800 ద్వారా ఉదయం 9.30 నుండి సాయంత్రం 7.30 గంటల వరకు వ్యవసాయ పంటలు, పాల ఉత్పత్తులు, ప్రభుత్వ పథకాలు, వాతావరణం గురించి రైతులు సమాచారాన్ని తెలుసుకొన వచ్చునని తెలిపారు.

లారీని ఢీకొని వాహన చోదకుడు మృతి

విశాలాంధ్ర-అద్దంకి ; ఆగి ఉన్న లారీని ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడు మృతి చెందిన సంఘటన అద్దంకి మేదరమెట్ల రోడ్డులోని కొంగ పాడు డొంక వద్ద శనివారం జరిగింది. మండలంలోని కొంగపాడు గ్రామానికి చెందిన గుడిపూడి ప్రసాద్ (45) శనివారం ఉదయం గుండ్లా పల్లి గ్రోత్‌సెంటర్‌లో విధులు నిర్వర్తించేందుకు స్వగ్రామం నుంచి ద్విచక్రవాహనంపై పోవుచుండగా మార్గ మధ్యలో కొంగపాడు డొంక వద్ద ఆగిఉన్న లారీని ద్వచక్రవాహనం ఢీకొనడంతో ప్రసాద్‌కు తలకు తీవ్రమైన గాయాలై అక్కడిక్కడే మృత్యువాతకు గురయ్యాడు.మృతుడు ప్రసాద్‌కు భార్య,కుమారుడు ఉన్నారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అద్దంకి పోలీసులు తెలిపారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అనే సూక్తి తో నిరుపేద అభాగ్యులకు, యాచకులకు, డంపింగ్ యార్డ్‌లో ఉన్న వారికి, పారిశుద్ధ్య కార్మికులకు జెసిఎన్ఎమ్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యుత్తు జేఈ తోట సహదేవుడు తల్లి దయమణి జ్ఞాపకార్థం 200 మందికి అన్నదానం చేశారు. దాతల కుటుంబ సభ్యులు తోట సుధాకర్ రావు, తోట సహదేవుడు, కుమార్తె తోట స్వర్ణలతతో కలసి వివిధ ప్రాంతాల్లో ఉంటున్న అనార్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కన్నెగంటి జాన్ వెస్లీ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులై సహకారాన్ని అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గోకతోటి జైపాల్, దూసరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల గొంతుక గద్దర్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజా వాగ్గేయకారుడు, పీడిత ప్రజల గొంతుక గద్దర్ భౌతికంగా మనల్ని వీడినా తూటా లాంటి ఆయన పాట పీడిత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటుందని బహుజన కెరటాలు వ్యవస్థాపకుడు పల్నాటి శ్రీరాములు అన్నారు.శనివారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గుదే రాజారావు అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ భవన్‌లో గద్దర్ సంస్మరణ సభ రాజారావు మాట్లాడుతూ ఆధిపత్య కులాల దూకుడు పాలనకు వ్యతిరేకంగా దళిత బహుజన శ్రామిక ప్రజల విముక్తి కోసం గద్దర్ తన ఆట పాట ద్వారా విశేషంగా కృషి చేశారని కొనియాడారు. బహుజన విప్లవ గాయకులు కొర్నేలు, రంజాన్, జయరావు ఆలపించిన గద్దర్ పాటలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చార్వాక మేకల ప్రసాద్, కాగిత కోటేశ్వరరావు, గద్దం ఏలియా, అబ్రహం లింకన్, అడ్వకేట్ భాషా, పఠాన్ రాజేష్, అంబటి మురళీకృష్ణ, డాక్టర్ పి సి సాయిబాబు, శరత్, పర్రె కోటయ్య, డాక్టర్ దేవిడ్ రాజు, వినయ్, శ్రీమన్నారాయణ, దాసరి లక్ష్మీ, పల్లవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల పిల్లలు విద్యలో ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికులు హైదంపేటకి చెందిన గోగుల నరేష్ బాబు కుమారుడు జస్వంత్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకి మాస్టర్ మైండ్స్ సిఏ కాలేజ్ గుంటూరు అత్యుత్తమ ప్రతిభా పురస్కారానికి ఎన్నికావడం హర్షణీయమని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడ్ర సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ క్రమ శిక్షణ కలిగిన మాజీ సైనికుని కుమారుడిగా జస్వంత్ మంచి మార్కులు పొందటమే కాకుండా ప్రతిభా పురస్కారానికి కూడా ఎంపిక కావటం గర్వించ దగ్గ విషయమన్నారు. మాజీ సైనికుల పిల్లలు అందరికి గోగుల జస్వంత్ ఆదర్శంగా నిలుస్తాడని కొనియాడారు. మాజీ సైనికులతో కలిసి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ హృదయ రాజు, సెక్రెటరీ తోట దుర్గా రావు, ముఖ్య సలహాదారులు అల్లావుద్దీన్, అసోసియేషన్ పెద్దలు సుంకర శేషగిరి రావు, జెట్టి జోసెఫ్, సయ్యద్ అఖిల్, భక్కా రామకృష్ణ రెడ్డి, రుక్మదరావు మొదలగు వారు పాల్గొన్నారు.

మోదీ మతతత్వంతో మణిపూర్ హింసాత్మకం

- క్రైస్తవ, ముస్లిం, ప్రజా సంఘాల శాంతియుత ర్యాలీ
- మౌనం వహిస్తున్న మోదీ రాజీనామాకు డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : ప్రధాని నరేంద్ర మోదీ మత తత్వ విధానాలే మణిపూర్ లో చెలరేగిన హింసాత్మక ఘటనలకు కారణం అని క్రైస్తవ, ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు ఆరోపించారు. మణిపూర్ మారణ హోమానికి నిరసనగా శనివారం పట్టణంలో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. క్రిస్టియన్, ముస్లిమ్ మత పెద్దల ఆధ్వర్యంలో ఐఆర్ఈఎఫ్ సంస్థ నుండి ప్రారంభమైన ర్యాలీ మసీదు సెంటర్, బస్టాండ్, పద్మావతి సెంటర్, రింగ్ రోడ్డు మీదుగా తాలూకా సెంటర్ కు చేరుకుంది. మోదీ మతతత్వ నిరంకుశ విధానాలు నశించాలని, దేశంలో శాంతి భద్రతలు కాపాడాలని, మణిపూర్ అల్లర్లను అరికట్టాలని, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మోదీ రాజీనామా చేయాలని లౌకిక వాదాన్ని కాపాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఏపీ క్రిస్టియన్ సెల్ నాయకులు బాలస్వామి, ఐఆర్ఈఎఫ్ అధినేత బిషప్ డాక్టర్ ఇమ్మనియేలు రెబ్బా మాట్లాడుతూ దేశాన్ని ఎంతో మంది ప్రధానులు పాలించారు కానీ మోదీ లాంటి మత టెర్రరిజాన్ని రెచ్చగొట్టే వ్యక్తిని ఇంత వరకు చూడలేదన్నారు. గుజరాత్ సీఎం గా ఉన్నప్పుడు మత కల్లోలకు పాల్పడిన ఉన్మాది నరేంద్ర మోదీ అని అన్నారు. భారత దేశ లౌకిక వాదానికి తిలోదాకాలిస్తు మైనార్టీలపై దాడులు చేయిస్తున్న ప్రధాని మోదీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముస్లిమ్ మత గురువు ఖాజీ తయ్యుబ్, నాయకులు జమీర్, మోహిద్దీన్ మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి, హత్యాచారాలకు, హత్యలకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని అన్నారు. దేశంలో మత కలహాలు చెలరేగుతున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీ సిగ్గుపడాలని అన్నారు. బైబిల్, ఖురాన్, భగవత్ గీత గ్రంథాలలో హింసకు ఎక్కడ తావులేదన్నారు. అన్ని మత విశ్వాసాలను గౌరవించి, మత సామరస్యం సాదించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని హితవు పలికారు. సిపిఎం పార్టీ నాయకులు సిహెచ్ మణిలాల్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జీ మోపిదేవి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు రాజీవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశానికి అత్యంత ప్రమాదం అన్నారు. మోదీ మతతత్వ విధానాలను దేశం నుండి తరిమి కొట్టేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పోస్టర్లు శామ్యూల్, ఇస్సాక్, మత్తయి, హనోక్, ముస్లీమ్ నేతలు ఖాన్ భాషా, అరీఫుల్ల, లాకర్ భాషా, మక్బుల్, ప్రశాంత్, సాంబశివరావు పాల్గొన్నారు.

బాలిక అత్యాచార ఘటనలో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర - బాపట్ల : చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ముద్దాయిని 24 గంటల్లో అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెంకటేశులు తెలిపారు. బాపట్ల డీఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పిట్టలవానిపాలెం మండలం,భవనంవారి పాలెం కొత్తరెడ్డి పాలెం గ్రామంలో 13 సంవత్సరాల బాధిత మైనర్ బాలిక తన అక్కకు ఆరోగ్యం సరిగా ఉండకపోవడంతో ఆమెకు సహాయకారిగా ఉండుటకు గ్రామానికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 10 తేదీన పాల ప్యాకెట్ తీసుకుని రావాటానికి షాపుకు వెళ్ళి పాల ప్యాకెట్ తీసుకొని వస్తుండగా వారి ఇంటికి కొంత దూరంలో నివాసం వుండే తూమాటి సురేష్ బాబు వారిని అడ్డగించి కేక్ ఇస్తానని ఆశా చూపించి రినితను తీసుకువెళ్లి తిరిగి తీసుకు రాకపోవడంతో బాధిత మైనర్ బాలిక రినిత కోసం ముద్దాయి ఇంటికి వెళ్లగా అతడు బాధిత మైనర్ బాలికను బలవంతంగా ఇంటిలోనికి తీసుకువెళ్లి అత్యాచారం చేసినట్లు తెలిపారు. పాల ప్యాకెట్ తీసుకురావడానికి వెళ్లినవారు ఎంతసేపైనా తిరిగి రాకపోవడంతో బాధితురాలి అక్క వారిని వెతుక్కుంటూ దుకాణం వద్దకు వెళ్ళగా పాల ప్యాకెట్ తీసుకొని వెళ్ళారని దుకాణం దుకాణదారుడు చెప్పడంతో తిరిగి ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలో ముద్దాయి ఇంటి బయట రినిత ఏడుస్తుండడంతో అక్కడికి వెళ్లి చూడగా ముద్దాయి బాధితురాలని అత్యాచారం చేస్తూ ఉండగా అతడి బారి నుండి బాధిత మైనర్ బాలికను కాపాడి జరిగిన విషయం తల్లికి చెప్పినట్లు తెలిపారు. అదేరోజు రాత్రి ఛందోలు పోలీస్ స్టేషన్‌లో బాధిత మైనర్ బాలిక ఇచ్చిన పిర్యాదు మేరకు ఛందోలు ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు మైనర్ బాలిక పై జరిగిన అత్యాచార కేసును డీఎస్పీ వెంకటేశులు దర్యాప్తు చేసి తూమాటి సురేష్ బాబు నేరం చేసినట్లు నిర్ధారించుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి భౌతిక సాక్షాదారాలను, నిపుణుల నివేదికను త్వరితగతిన పొంది ఒకదానికొకటి క్రోడీకరించుకుని సంబంధిత న్యాయస్థానంలో ముద్దాయిపై అభియోగ పత్రం దాఖలు చేసి, న్యాయస్థానంలో ముద్దాయికి కఠినమైన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. మహిళల పై, మైనర్లపై నేరాలకు పాల్పడే వారి పట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్ ఉన్నారు.

ప్రమాదభరితంగా ఫ్లెక్సీలు

విశాలాంధ్ర - రేపల్లె : అధికార పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రమాద భరితంగా మారాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకుల నుండి వార్డు సభ్యుల వరకు తమ నాయకుడని ప్రసన్నం చేసుకోవటానికి పోటీ పడి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రేపల్లె ప్రధాన రహదారి నుండి గుడికాయలంక సజ్జవారిపాలెం, సెంటర్ మీదుగా నగరం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పై నిర్మించిన డివైడర్ మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలకు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రహదారికి అటు వైపు నుండి వచ్చే వాహన చోదకులు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక నిత్యము ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫ్లెక్సీల వలన పర్యావరణానికి ప్రమాదం వాటిల్లుతుందని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని గతంలో సర్కార్ ప్రకటించింది. ఆ తరువాత ఫ్లెక్సీల ఉసేలేదు. అయితే నేతలు సందర్భాలకు అనుగుణంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం సహజం, వాటిని తొలగించే భాధ్యతను తీసుకోక పోవటం పలు విమర్శలకు తావిస్తోంది. సమయపాలన పాటించకుండా, ఫ్లెక్సీలు కట్టి వదిలి వేయటంతో సమస్యలు వస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్లెక్సీలు తొలగించాలని అధికారులకు అర్జీలు అందజేసిన నాయకులకు వత్తాసు పలుకుతూ, అధికారులు సైతం నిబంధనల మేరకు తొలగించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫ్లెక్సీల ఏర్పాటుకు ఆయా పరిధిలోని అధికారులనుండి అనుమతులు తీసుకుని, పన్నులు చెల్లించాల్సిన నాయకులు అధికార పార్టీ నేతల అనుచరులమంటూ చెలరేగి పోతున్నారు. అధికారులు స్పందించి రేపల్లె, నగరం సెంటర్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించసాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

ఎస్సై సురేష్ అక్రమాలపై ఫిర్యాదు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గుడిపల్లి సురేష్ చట్ట వ్యతిరేఖమైన, చట్ట విరుద్ధమైన కార్యక్రామలకు పాల్పడుతూ అన్యాయాలనులను ప్రోత్సహిస్తూ పోలీస్ శాఖకు తీవ్రమైన చెడ్డ పేరు తీసుకవచ్చి అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఎస్పీ వకుల్‌జిందాల్‌కు పిర్యాదు చేశారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆమంచి ఎస్పీని కలిసి లిఖితపూర్వకంగా పలు ఆధారాలతో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ వేటపాలెంలో సామాన్య పేద ప్రజలు ఎస్సై చట్ట విరుద్ధమైన అవినీతి చర్యలతో తీవ్రంగా అన్ని విధాల నష్టపోతున్నారన్నారు. కానిస్టేబుల్ అలెక్స్‌ని రామన్నపేటకు చెందిన ఆవుల అశోక్ ని తన కలెక్షన్ ఏజెంట్లుగా పెట్టుకుని వారిచే అక్రమ ఇసుక, సింగిల్ నెంబర్, కోడిపందాలు, క్రికెట్ బెట్టింగ్ అక్రమ మద్యం రవాణా పనులు చేయిస్తూ వారి వద్ద నుండి రోజువారి వసూళ్ళు చేయించుకుంటూ తన అక్రమ సామ్రాజ్యాన్ని రోజు రోజుకి విస్తరించుకుంటున్నారన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు ఆమంచి తెలిపారు. జడ్పీటీసీ ఆకురాతి పద్మిని దేవి, వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమల దేవి,కౌన్సిలర్ సల్లూరి సత్యానందం, ఏ ఎంసీ మాజీ చైర్మన్ మార్పు గ్రిగోరి, మునిసిపల్ మాజీ కాంట్రాక్టర్ కోటి దాసు,గంగాధర్,బండ్ల బాబు తదితరులున్నారు.

మహాశక్తితో మహిళల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - బాపట్ల : మహాశక్తితోనే మహిళల జీవితాల్లో వెలుగులు వస్తాయని టీడీపీ బాపట్ల పార్లమెంటు నాయకురాలు పల్లం సరోజిని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు తెలుగు మహిళల ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ 3వ వార్డ్‌లో మహాశక్తి టీం ఇంటింటికి పర్యటించి చంద్రబాబు నాయుడు ఇటీవల మహానాడులో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారెంటీ మనిఫెస్టోలో మహిళల కోసం ప్రకటించిన మహాశక్తి పథకంపై వివరిస్తూ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. నాయకులు యలవల వెంకటేశ్వర్లు, చెన్నుపాటి హైమావతి,బొడ్డు గోవిందు, భావన్నారాయణ,పిట్టు వాణి, కూచిపూడి జాన్సీరాణి, మహాలక్ష్మి,పద్మ, నవనీతం, రమాదేవి, నజ్మ, మరియమ్మ,పల్లం జీవన్,శంకర్, మహిళలు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు: డీఎస్పీ

విశాలాంధ్ర - చీరాల : రెచ్చగొట్టు వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పని డీఎస్పీ ప్రసాదరావు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వేటపాలెం మండలంలోని రామన్నపేట గ్రామ పంచాయతీ 6, 10 వార్డు లకు ఉప ఎన్నికల నామినేషన్ పక్రియలో మాజీ ఎమ్మెల్యే , పర్చూరు వైసీపీ ఇంచార్జీ అమంచి కృష్ణ మోహన్ చీరాల వైసీపీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు వెంటనే స్పందించామన్నారు. అక్కడ గుంపును చెదరగొట్టి, అక్కడి పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకొని ప్రశాంత వాతావరణం తీసుకువచ్చామన్నారు. తాజాగా రామన్నపేట ఘటనపై జనసేన నాయకుడు అమంచి శ్రీనివాసరావు (స్వాములు) మీడియా సమావేశం పెట్టి చీరాల వైసీపీ ఇంచార్జీ కరణం వెంకటేష్ బాబును పరుష పదజాలంతో దుషిస్తూ, దూషణలను తన ఇంటి వద్ద నుండి సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్‌ల ద్వారా పంపి, వివిధ సమూహాల మధ్య శతృత్వం కలిగించే విధంగా, ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా మాట్లాడారన్నారు. అతని వాఖ్యల వల్ల చీరాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడుతుందన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడిన మాటలు రెచ్చగొట్టే విధంగా ఉండటంతో అతని మీద చట్టపరంగా వేటపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల మధ్య గొడవలు జరిగే విధంగా మాట్లాడినా, లేదా సోషల్ మీడియా వాట్సప్‌ల ద్వారా రెచ్చగొట్టే మాటలు చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలుతీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

ఉప ఎన్నికలో ప్రజాస్వామ్యం అపహాస్యం

విశాలాంధ్ర - వేటపాలెం : నామినేషన్లను తిస్కరించి ప్రజాస్వామ్యం అపహాస్యం చేశారని జనసేన నాయకులు ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు) ఆరోపించారు. రామన్నపేట పంచాయతీలో జరుగుతున్న బై ఎలక్షన్లలో న్యాయబద్ధమైన జనసేన మద్దతుతో వేసిన నామినేషన్ను తిరస్కరించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని జనసేన నాయకులు ఆమంచి శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. శనివారం ఆయన పందిళ్ళపల్లి లోని నూతన నిర్మాణంలో ఉన్న తన స్వగృహం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేటలో నామినేషన్ న్యాయబద్ధంగా జనసేన పార్టీ తరఫున కిరణ్ నామినేషన్ వేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అతని తనయుడు వెంకటేష్ బాబులు ప్రోత్బలంతో నామినేషన్ పత్రాలను చెల్లనివిగా చేయటం తగదన్నారు. 10వ తేదీ రామన్నపేట పంచాయితీ నామినేషన్ల సందర్భముగా తలెత్తున ఘర్షణలో తన తల్లిని దూషించడం తగదనే ఆయన హెచ్చరించారు. చీరాల గడ్డ ఆమంచి అడ్డా అని ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని ఆయన మండిపడ్డారు. కేవలం వారి అనుచరులు వేసిన నామినేషన్లు మాత్రమే చెల్లె విధంగా ఇతరులు వేసిన నామినేషన్లన్నీ చల్లనివిగా చేయటం ఎన్నికలలో గెలవలేక ఏకగ్రీవం చేయాలని కలలు కంటున్నారని అది ఎట్టి పరిస్థితుల్లో జరగదని అన్నారు. తమ పార్టీ తరపున చీరాల ఆర్డీవోకి ఫిర్యాదు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తన తల్లిని దూషించిన కరణం వెంకటేష్‌ని ఈ సందర్భంగా ఆయన తీవ్ర దుర్భాషలాడారు. రామన్నపేట పంచాయితీ నామినేషన్ల ఘట్టం ముగిసినాక తలెత్తిన ఘర్షణలలో పోలీసులను అండగా పెట్టుకొని పోలీసులు చేతే కారులను ధ్వంసం చేయటం సరికాదని హేతువు పలికారు. ఉద్యోగులు వారి పని వారు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. సమావేశంలో జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రియాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర నాయకులు నుండి క్షేత్రస్థాయిలో సర్పంచుల వరకు రౌడీయిజానికి పాల్పడుతుందన్నారు. ఇళ్లల్లో ఆడవారిని దూషించే చర్యలు సహేచకమైనవి కావని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అవాకులు చవాకులు పేల్చితే సహించం

విశాలాంధ్ర -చీరాల : చీరాల ఎమ్మెల్యే కరణం బలరాంకృష్ణమూర్తి ఆయన తనయుడు చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్‌పై ఆమంచి కృష్ణమోహన్ అవాకులు చవాకులు పేల్చితే సహించేదిలేదని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు హెచ్చరించారు. చీరాల అర్‌అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం వైస్సార్సీపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంజనం మాట్లాడుతూ ఒకే పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం జరిగే చర్యలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని,పర్చూరు వైకాపా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆమంచి కృష్ణమోహన్‌కు చీరాలలో ఏం పనని,నామినేషన్ పత్రాలు పూరించడం చేతకాని టీడీపీ ఇంచార్జి కొండయ్య చీరాల నియోజకవర్గ శాసనసభ్యుడు, కరణం బలరామకృష్ణ మూర్తి,వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ గురించి విడ్డూరంగా ఉందన్నారు. చీరాలకు ఎంతో మంది వస్తుంటారు పోతుంటారు,నీది కూడా అదే పరిస్తితని కొండయ్య గుర్తుంచుకోవాలని , చీరాలలో చంద్రబాబు నీకు సీటు ఇస్తాడో లేదో ముందు తెలుసుకోవాలన్నారు. వార్డు నంబర్ ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియ పూర్తి చేయడం చేతకాక, ఎమ్మెల్యే వైస్సార్సీపీ ఇంచార్జిపై అక్కసు కక్కుతున్నావని, కనీసం ఎదో ఒక చోట నీకు సీటు లభిస్తే నామినేషన్ పత్రాలను సరిగ్గా పూర్తి చేయడం నేర్చుకోవాలన్నారు.కొండయ్య నీకు కరణం బలరామకృష్ణ మూర్తిని విమర్శించే తెలివితేటలు లేక ఎవడో పక్క నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి సలహాలు సూచనలతో అవాకులు చెవాకులు పేలొద్దని మళ్ళీ ఇటువంటి బురద చల్లే పద్ధతులు పాటిస్తే చీరాలలో తిరగలేవన్నారు.నిన్నగాక మొన్న పెద్దాయన కాళ్లపై పడి నువ్వు కొన్న ఐదు ఎకరాలు ల్యాండ్ కన్వర్షన్ చేయించుకొని ఎవడో ఇచ్చిన స్క్రిప్టులు ఇక్కడ చదివితే బాగోదని హెచ్చరించారు.ఎస్సీలు బీసీలు అని మాట్లాడుతున్నావు చీరాలలో ఎంతమంది ఎస్సీలు నీతో ఉన్నారు, ఎస్సీలను రాజకీయంగా తక్కువ చేసేందుకు వారికున్న పట్టణాధ్యక్షుడు పదవి తొలగించలేదా అని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి ప్రతి పక్ష నేతగా ఉన్నప్పుడు చీరాల పాదయాత్రలో పాల్గొన్న నీవు బీసీలు అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని చెప్పి,ఇప్పుడు ఎం మాట్లాడుతున్నావో గ్రహించుకోవాలన్నారు.చీరాల వాస్తవ పరిస్థితులు తెలియని నీవు కొంతకాలం టీడీపీలో పనిచేసేందుకు వచ్చావని నీ పని నువ్వు చూసుకొని వెళ్ళిపోతే మంచిదని తండ్రి సమనులైన ఎమ్మెల్యే బలరామకృష్ణ మూర్తి గురించి, వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ గురించి అడ్డు అదుపు లేకుండా నోటికి పనిచెబితే నీకు బుద్ది చెప్పాల్సివస్తుందన్నారు.ఒకప్పుడు బలరామకృష్ణ మూర్తి దయతో ఒంగోలు ఎంపీ సీటుకు పోటీ చేసిన నువ్వు పెద్దాయనని విమర్శించడం ఎంతవరకు సబాబో ఆలోచించుకోవాలన్నారు.పర్చూరు వైకాపా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆమంచి కృష్ణమోహన్‌కు చీరాలలో ఏం పని అని గతంలో బలరామకృష్ణమూర్తి అద్దంకి,మార్టూరులో ఎమ్మెల్యేగా చేసినప్పటికీ ప్రస్తుతం చీరాల ఎమ్మెల్యే గా ఉంటున్నా ఎప్పుడు అద్దంకి, మార్టూరులో రాజకీయంగా వేలు పెట్టి వివాదాలు సృష్టించలేదన్నారు.ఒకే పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం జరిగే చర్యలకు పక్క నియోజకవర్గ ఇంచార్జి పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చీరాల కొంద్రు బాబ్జి, మళ్లీ రామకృష్ణ,ఆసోది అంకాలరెడ్డి,సుబ్బయ్య, కాపూరి రమణారెడ్డి పులి వెంకటేశ్వర్లు,సంజీవరావు వాసిమల్ల వాసు,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

అధైర్యపడొద్దు అండగా ఉంటా : ఆమంచి

విశాలాంధ్ర -చీరాల : అధైర్య పడొద్దు అండగా ఉంటానని చీరాల మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైస్సార్సీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు.ఆగస్టు పదో తేదీన రామన్నపేట పంచాయితీ ఉప ఎన్నికల నామినేషన్ల సందర్భంగా చెలరేగిన వివాదంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ సునీతకి రాయి తలకు తగిలి గాయమవ్వగా శనివారం చీరాల మాజీ శాసనసభ్యులు పర్చూరు వైసిపి ఇన్చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మార్పు గ్రేగోరి,కౌన్సిలర్లు సత్యానందం,చీరాల వైసీపీ నాయకులు ఎంద్రపాటి సునీల్,న్యాయవాదులు షేక్ సిరాజ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో జాతీయ జెండాలు లభ్యం

విశాలాంధ్ర -నిజాంపట్నం : ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా 2.0' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తపాలా శాఖ జాతీయ జెండాల పంపిణీని చేపట్టిందని నిజాంపట్నం సబ్ పోస్టాఫీసు పోస్టు మాస్టర్ వి.శ్రీనివాస్ గాంధీ తెలిపారు.శనివారం స్థానిక పోస్టాఫీసులో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా తయారైన జాతీయ జెండాలను రాష్ట్రంలోని ఏ పోస్టాఫీసు నుంచైనా పొందవచ్చని తెలిపారు.30/20 సైజులోని జాతీయ పతాకాన్ని రూ.25 నామమాత్రపు ధరతో కొనుగోలు చేయొచ్చని చెప్పారు.నిజాంపట్నం గ్రామ పరిధిలో ఎవరికైనా జాతీయ జెండాలు కావలసిన వారు స్థానిక సబ్ పోస్టాఫీసులోని పోస్టు మాస్టర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ సేవల్ని వినియోగించుకుని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా భారీగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పేదలకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర -చీరాల : పేదలకు అన్నదానంచేయడం గొప్ప కార్యమని న్యాయవాది హేమంత్ కుమార్ అన్నారు.ప్రతి రెండవ శనివారం నేతాజీ సేవ సంస్థ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ మాట్లాడుతూ నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకమని,ఆయన జీవితన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అనంతరం వంద మంది పేదలకు ,రిక్షా కార్మికులకి అల్పాహారం అందించారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు చుండూరి కృష్ణమూర్తి ,కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి , వెంకటేశ్వరరావు ,సంకా చంద్రమౌళి,అన్నంరాజు సుబ్బారావు,మంకెన మణిబాబు,భాగి కృష్ణమూర్తి , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర - మార్టూరు : జాతీయ రహదారిపై శుక్రవారము రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ మండలంలోని ఇసుక దర్శి గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని మహిళగా శనివారం పోలీసులు గుర్తించారు ఎస్సై కే కమలాకర్ వివరాలు ఇలా ఉన్నాయి జొన్న తాళి సెంటర్లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా మృతి చెందిన అపరిచిత మహిళ యాచకురాలుగా స్థానికులు భావించిన సంగతి తెలిసిందే. ఇలా ఉండగా ఇసుక దర్శి గ్రామానికి చెందిన వల్లపు గోవిందరాజు మతిస్థిమితం లేని తన చెల్లెలు వల్లపు సుబ్బరావమ్మ 47 శుక్రవారం ఇంటి నుండి కనిపించకుండా వెళ్లిపోయిందని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్ట్ మార్టం నిమిత్తం ఉంచిన మహిళ మృతదేహాన్ని పోలీసులు గోవిందరాజుకు చూపించగా మృతురాలు తన చెల్లెలు సుబ్బరావమ్మ అని గుర్తించారు గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి సుబ్బరావమ్మ మృతి చెందిన విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బండ్ల బాబుపై దాడిని ఖండిస్తున్నాం

విశాలాంధ్ర -చీరాల రూరల్ : వేటపాలెం మండలం రామన్నపేట ఉప ఎన్నికల్లో నామినేషన్లు సమర్పించడానికి వెళ్లిన మాజీ ఎంపీటీసీ బండ్ల బాబుపై దాడి సరికాదని, ఈ చర్యను ఖండిస్తున్నామని జాతీయ చేనేత ఐక్య వేదిక కన్వీనర్ శీలం వెంకటేశ్వర్లు అన్నారు. అతను బీసీలలో చేనేత కులానికి చెందిన వ్యక్తి అని అన్నారు. నియోజకవర్గంలో కరణం బలరామ కృష్ణమూర్తి విజయానికి అందరం కృషిచేశామని గుర్తు చేశారు.రాజకీయాలు వేరు వేరుగా ఉంటాయని, అన్నిటికీ అతీతంగా తామందరం కరణం బలరామ కృష్ణమూర్తి విజయానికి పాటు పడ్డామని, బండ్ల బాబుపై కరణం అనుచరులు దాడి చేయడం సరికాదు అని అన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం

విశాలాంధ్ర -చీరాల రూరల్ : చీరాల మునిసిపల్ పరిధిలోని వైకుంఠపురం 23 వ వార్డులో కాంక్రీట్ సిమెం టు రోడ్డు నిర్మాణాన్ని ప్రారం భించడానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజల అవసరం కోసం గుర్తించిన అభివృద్ధి పనులు చేపట్టడం హర్షణీయమన్నారు. మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే ప్రజల రాక పోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీఈ యేసయ్య, సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ఏసీబీ వలలో భారీ అవినీతి చేప చిక్కింది.చెరుకుపల్లి విద్యుత్ శాఖ ఏడీఈ దాసరి శ్యామ్‌సుందర్ పిట్టలవానిపాలెం మండలంలోని చందోలులో ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని చందోలు గ్రామానికి చెందిన అలీ తన ఐస్ ఫ్యాక్టరీకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు. ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చేందుకు ఏడీఈ శ్యామ్‌సుందర్ లంచం డిమాండ్ చేయగా బాధితుడు అలీ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. శ్యామ్ సుధాకర్ రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా గుంటూరు ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏడీఈ పై కేసు నమోదు చేశామని ఏసీబీ అధికారులు శనివారం తెలిపారు.